# సాంకేతిక విద్య విస్తరణ


స్రోహన్ మహాపాత్రో


రాహుల్ దాస్


అనుభవ్ నాథ్

మొదటి పేజీ తరువాయి

కల్పిస్తున్నారు. ఈ ఏడాది బీటెక్ కోర్సు అడ్మిషన్లు పురస్కరించుకుని ఆర్థిక బలహీన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు. మహిళ సాధికారతను పురస్కరించుకుని యువతులకు అదనంగా 17.6 శాతం అదనపు సీట్లు కేటాయించారు. తాజాగా వెల్లడైన సమీక్ష జాబితాలో ద్వితీయ, తృతీయ తరం ఐఐటీ వర్గంలో ఈ సంస్థ అత్యధికంగా 420 మంది విద్యార్థుల్ని బీటెక్ కోర్సులో చేర్చుకుందని వివరించారు. పూర్తి స్థాయి సదుపాయాలతో విద్యార్థులకు హాస్టల్ గదుల్ని క్యాంపస్ సొంత భవనంలో ఏర్పాటు చేశారు.

ఆసియా దేశాల నుంచి జాతీయ సాంకేతిక విద్యా సంస్థలు ఖండాంతరంగా విస్తరించాలనే యోచనతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 1,000 మంది ఆసియా దేశాల మేధావులు పీహెచ్‌డీ కొనసాగించేందుకు భారత దేశం విచ్చేయనున్నారు. వీరి రాక కోసం స్థానిక ఐఐటీ సకల సదుపాయాలతో స్వాగతం పలుకుతుందని చెప్పారు. ప్రపంచ శ్రేణి తొలి 100 ఉన్నత సాంకేతిక విద్యా సంస్థల్లో స్థానం సాధించే దిశలో తాము నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థలో కొత్తగా మరో శాఖ ప్రారంభించే యోచనతో సన్నాహాలు చేస్తున్నామన్నారు.

### స్రోహన్ మహాపాత్రో మేటి విద్యార్థి

స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని 36 మందికి పీహెచ్‌డీ, 105 మందికి ఎమ్.టెక్, 67 మందికి ఎమ్ఎస్సీ, 152 మందికి బీటెక్ ఉత్తీర్ణత పట్టాలు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థి స్రోహన్ మహాపాత్రో భారత రాష్ట్రపతి బంగారు పతకం సాధించాడని తెలిపారు. ఇద్దరు విద్యార్థులకు ఈ ఏడాది డైరెక్టర్ స్వర్ణ పతకం ప్రదానం చేస్తామని వారిలో ఎమ్.టెక్ విద్యార్థి రాహుల్ దాస్, ఎమ్ఎస్సీ (కెమిస్ట్రీ) విద్యార్థి అనుభవ నాథ్‌లు ఉన్నారని పేర్కొన్నారు.